RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజా  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా అర్సి ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 147 పేజీలు: 08 బుధవారం12నవంబర్2025




## అందెశ్రీని గౌరవించడానికి

# కృషి చేస్తాం

### వారి ఇంటిలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం..

ప్రజా గొంతుక డెస్క్ ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ నీకోల్పోవడం తెలంగాణ సమాజంతో పాటు వ్యక్తిగతంగా తనకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.ఆయన రాసిన ప్రతీ పాట తెలంగాణలో స్ఫూర్తిని నింపిందని కీర్తించారు. అందుకే ఆయన రాసిన 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని పాఠ్యాంశంగా చేర్చేందుకు మంత్రివర్గంలో నిర్ణయం తీసుకుంటామని మాటిచ్చారు. ఆయన పేరుతో ఒక స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అందెశ్రీ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించేందుకు తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఆయన పాటల సంకలనం 'నిప్పుల వాగు' తెలంగాణ సమస్యలపై పోరాడేవారికి గైడ్‌గా ఉపయోగపడుతుందని వివరించారు సీఎం రేవంత్‌రెడ్డి.

## వారిని వదిలే ప్రసక్తే లేదు

ప్రజా గొంతుక డెస్క్ ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన బాంబు పేలుడుపై ఘటన గురించి ప్రస్తావించారు. ఎర్రకోట వద్ద బాంబు దాడికి పాల్పడిన నిందితులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. భయంకరమైన సంఘటన అందరినీ బాధపెట్టింది. చాలా బాధాకరమైన హృదయంతో భూటాన్ కు వచ్చాను. బాధిత కుటుంబాల బాధను నేను అర్థం చేసుకున్నాను. ఈ రోజు మొత్తం దేశం వారితో నిలుస్తుందని మోదీ తెలిపారు.ఢిల్లీ పేలుడు ఘటనపై దేశంలోని పలు దర్యాప్తు సంస్థలు విచారణ జరుపుతున్నాయి. దర్యాప్తు సంస్థలతోపాటు ముఖ్యమైన వ్యక్తులతో నేను ఎప్పటికప్పుడు మాట్లాడుతూనే ఉన్నాను. దాడికి గల కారణాలను త్వరలోనే అధికారులు వెల్లడించనున్నారని పేర్కొన్నారు.








## ఇంటికో పారిశ్రామిక వేత్త..

### ఆలోచనతో రండి.. అవకాశాలు అందుకోండి

ప్రజా గొంతుక డెస్క్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకాశం జిల్లాకనిగిరిలోపర్యటించారు.మట్టిలో పుట్టిన మాణిక్యాలను సాన పెట్టే బాధ్యతను తాను తీసుకుంటానని, ఒక కుటుంబానికి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేసే లక్ష్యంతో పని చేస్తున్నట్టుగా చంద్రబాబు చెప్పారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో కనిగిరిలో 5 వేల ఉద్యోగాలు వస్తున్నాయని తెలిపారు. బ్రహ్మంగారు చెప్పినట్టు కనిగిరి త్వరలోనే కనకపట్నం అవుతుందన్నారు. రిలయన్స్ సంస్థ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బ్రవరీస్ ప్లాంట్ ఇక్కడ పెట్టిందన్నారు. అది ఎలా సాధ్యం అయిందో సీఎం చెప్పారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తోపాటుగా స్పీడ్ ఆఫ్ ఎగ్జిక్యూటివ్ ది బిజినెస.. ఈ రెండింటితో సాధ్యమైందన్నారు.



## బిహార్ ఎగ్జిట్ పోల్స్‌లో ఎన్డీయేదే హవా!

ప్రజా గొంతుక డెస్క్ పీపుల్స్ పల్స్' సంస్థ విడుదల చేసిన బీహార్ ఎగ్జిట్ పోల్ ప్రకారం, ఎన్డీఏ కూటమికి స్పష్టమైన ఆధిక్యం లభించే అవకాశం ఉంది. మొత్తం 243 స్థానాల్లో, మెజారిటీకి 122 సీట్లు అవసరం కాగా, ఎన్డీఏకు 133 నుంచి 159 సీట్లు దక్కుతాయని అంచనా.మహాఘట్‌బంధన్ 75-101 సీట్లతో రెండో స్థానంలో నిలవనుంది. జేఎస్పీ 0-5 సీట్లు, ఇతరులు 2-8 సీట్లు గెలుచుకోవచ్చని సర్వే వెల్లడించింది.

## మొంథా తుపాను బాధితులకు ఆర్థిక సాయం

ప్రజా గొంతుక డెస్క్ మొంథా తుపాను బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అందులో ఇళ్లు మునిగిపోయిన బాధిత కుటుంబాలకు రూ. 15వేల చొప్పున సాయం అందించడం కూడా ఉంది. వరద బాధిత కుటుంబాలకు తక్షణ సాయంగా రూ. 12.99 కోట్లను విడుదల చేస్తున్నట్టుగా తెలిపింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం12నవంబర్2025

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం

ఆదర్శనీయమని అదనపు కలెక్టర్ నగేష్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి నవంబర్ 11)అబుల్ కలాం ఆజాద్137 జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో మంగళవారం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంబంధిత అధికారులు సిబ్బందితో అదనపు కలెక్టర్ నగేష్ అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆజాద్ జయంతి రోజును జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహిస్తారని తెలిపారు. దేశంలోని విద్యాభివృద్ధికిబాటలు వేసిన మొదటి దేశ విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని కొనియాడారు.జర్నలిజంలో అపార అనుభవంతో ఉర్దూ పత్రికను నెలకొల్పి సమాజంలో నెలకొన్న రుగ్మతలను రూపుమాపేందుకు కృషి చేశారని చెప్పారు. కేంద్ర విద్యాశాఖా మంత్రిగా పని చేసి విద్యావ్యవస్థలో గణనీయమైన మార్పులు తీసుకవచ్చారని వివరించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య,ఇన్చార్జి మైనారిటీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, కలెక్టరేట్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.








## మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మౌలానా అబ్దుల్ కలాం గారి జన్మదినవేడుకలు

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి నవంబర్ 11) మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో, భారతరత్న స్వాతంత్ర సమరయోధుడు భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి డాక్టర్ అబుల్ కలామ్ ఆజాద్ గారి జన్మదిన వేడుకలను మెదక్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వచనం జరిగింది . అదేవిధంగా దేశానికి కలాం గారు చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ఆయనకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆఫీస్ మొల్సబ్ మెదక్ పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, యువ నాయకులు ఆమీర్, ముసమిల్ రమేష్ ప్రవీణ్ అన్వర్ పాల్గొనడం జరిగింది.



## తల్లాడ మండలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి సెంటర్ నిర్వాహకులకు పలు సూచనలు ఆదేశాలు ఇచ్చారు అలాగే రైతులను ధాన్యం కొనుగోలు ఏ విధంగా జరుగుతున్నది నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని అమ్ముతున్నారా లేదా ధాన్యాన్ని శుభ్రపరిచే విధానం పైన రైతులను అడిగి తెలుసుకున్నారు మండలంలోని అన్ని కేంద్రాలలో ఎలాంటి సమస్యలు లేకుండా రైతులు వద్ద నుండి కొనుగోలు చేసి కేటాయించిన మిల్లులకు పంపాలని బిల్లులనుండి వెంటనే రసీదులు పొంది ట్యాబ్ ఎంట్రీ చేసి రైతులకు 48 గంటల్లో ఆన్లైన్ చేసే విధంగా పని చేయాలని సూచించారు రంగం బంజర ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పలు రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తగా కొనుగోలు చేయాలని మాయిశ్చర్ సరిగా వచ్చిన తర్వాతే రైతుల తరపున హమాలీలకు గన్ని బ్యాగులను ఇచ్చి కాటాలు వేసి మిల్లులకు పంపాలని ఆదేశించారు ఏ రోజు పూర్తయిన రైతుల వివరాలను అదే రోజు పుస్తక నిర్వహణ చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై కార్పొరేషన్ జిల్లా మేనేజర్ శ్రీలత జిల్లా సివిల్ సప్లై అధికారి, మండల వ్యవసాయ అధికారులు తాజుద్దీన్ ఏఈఓ త్రివేణి మండల రెవెన్యూ అధికారులు ఏపీఎం రవికుమార్ సిసి సీతా మహాలక్ష్మి సెంటర్ నిర్వాహకులు రైతులు పాల్గొన్నారు

# మోడీ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై 26న దేశవ్యాప్త నిరసనలు.



4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలి.నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:11కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి.మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై ఈనెల 26న జరగనున్న దేశవ్యాప్త నిరసనలను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.మంగళవారం సిఐటియు నిడమనూర్ మండల జనరల్ బాడీ సమావేశం ఇంజమూరి శివ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం ఐక్యంగా సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. 1970లో ఐక్యత పోరాటం నినాదంతో సిఐటియు ఆవిర్భవించిందని నాటినుండి నేటి వరకు కార్మిక వర్గాన్ని ఒక వర్గంగా ఐక్యం చేయడం కోసం వారి హక్కుల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించి విజయాలు సాధించిందని అన్నారు.బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక వర్గాన్ని పెట్టుబడుదారులు మరింత దోపిడీ చేసుకోవడానికి అవకాశం ఇచ్చిందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ,దేశంలో సహజ వనరులన్నీ బడా కార్పొరేట్ పెట్టుబడుదారులకు అప్పనంగా అప్పజెప్తోందని అన్నారు. నవంబర్ 26న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే దేశవ్యాప్త నిరసన జయప్రదం చేయాలని కోరారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందర కార్మిక వర్గానికి అనేక హామీలు ఇచ్చిందని ఏ ఒక్క హామీ అమలు చేయకుండా కార్మికులను మోసం చేసిందని విమర్శించారు.కార్మిక వర్గ సమస్యల పై చర్చించడానికి నవంబర్ 29,30 తేదీలలో నల్లగొండలో జరిగే సిఐటియు జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా నిడమనూర్ మండల సిఐటియు కన్వీనర్ గా కోమండ్ల గురువయ్యను ప్రకటించారు.ఈ కార్యక్రమంలో కే వి పి ఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్, బొడ్డు లింగయ్య, తోటపల్లి బాల నారాయణ, చిత్రం శీను, మోక్షిత్, వింజమూరు ఉదయ్, గోలి లక్ష్మీనారాయణ, ఇరిగి కోటయ్య, ధనమ్మ, మల్లేశ్వరి, వెంకటమ్మ, సైదమ్మ, మేరమ్మ,ఈదమ్మా, మంగమ్మ, వింజమూరు పుల్లయ్య, లాలు, మైసయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ రోడ్డు నందు మైనింగ్, పోలీస్ శాఖ ఆకస్మిక తనిఖీలు.

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, జిల్లా కలెక్టర్ త్రిపాఠి ఆదేశాల మేరకు తనిఖీలు......నల్లగొండ పట్టణ వన్ టౌన్ సిఐ%-%ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డినల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:11ఇసుకను బుక్ చేసిన కస్టమర్లకే మాత్రమే సరఫరా చేయాలి.బ్లాక్ చేసి బ్రోకర్లకు అమ్మితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం.బ్రోకర్లు,దళారీలు ఇసుక బుక్ చేసి బ్లాక్ చేయడం, అధిక ధరకి అమ్మడం గుర్తించిన పక్షంలో సంబంధిత బ్రోకర్లపై కేసులు నమోదు చేసి, ట్రాక్టర్లు సీజ్ చేయడంతో పాటు డ్రైవర్లను జైలు పంపించే ప్రక్రియ జరుగుతుందని హెచ్చరిక.డెలివరీ నియమం కస్టమర్ బుక్ చేసిన అడ్రస్‌కి అప్పుడే, ఎక్కడ ఆపకుండా తప్పనిసరిగా డెలివరీ చేయాలిరోడ్లు నిలిపి ట్రాఫిక్ జాం చేయటం ఇతరులకు ఇబ్బందులు కల్పిస్తే ఉపేక్షించేది లేదు...ట్రాక్టర్ డ్రైవర్లు అన్ని వాహన డాక్యుమెంట్లు, ఎంట్రీ/ఎగ్జిట్ రికార్డులు కలిగి ఉండాలి..నంబర్ ప్లేట్లు ముందు-వెనుక స్పష్టంగా ఉండాలి.ఇసుక బుక్ చేసిన కస్టమర్లు ఎవరైనా ఇబ్బంది పడ్డట్లయితే వెంటనే మైనింగ్ శాఖకు లేదా పోలీసులు ఫిర్యాదు చేయవచ్చని సూచన...తరచుగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, దళారీ వ్యవస్థను నడిపే వ్యక్తులపై కఠిన చర్యలు అమలు చేస్తామని అధికారులు వెల్లడి






## విద్య ద్వారానే పేదరిక నిర్మూలన సాధ్యం : కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం విద్య ద్వారానే పేదరికం నుంచి శాశ్వత విముక్తి సాధ్యమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో ఆయన ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తొలి నెహ్రూ కేబినెట్‌లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారని, ఆయన పుట్టినరోజు జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు.హిందీ, అరబిక్, బెంగాలీ, ఇంగ్లీష్ భాషలపై పట్టు కలిగిన ఆజాద్ దేశంలోని ప్రతి వర్గానికీ విద్యా అవకాశాలు కల్పించేందుకు కృషి చేశారని చెప్పారు. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం 1992లో భారతరత్న పురస్కారం అందజేసి గౌరవించిందని పేర్కొన్నారు.పేదరికం విద్యతోనే దూరమవుతుందని నమ్మిన ఆజాద్ దృష్టిలో ప్రతి పేదవాడికి విద్య హక్కుగా ఉండాలని అభిప్రాయపడ్డారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే దిశగా మైనారిటీ విద్యకు ప్రాధాన్యత ఇస్తూ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసిందని, ముఖ్యంగా బాలికల విద్యపై దృష్టి సారించిందని కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. వేణు, జిల్లా మైనారిటీ శాఖ అధికారి రంగారెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాలపేట గ్రామం లో ఘనంగా నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజ

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు కోసూరి. నరసింహా రావు స్వామి 18 వ పడి సందర్భంగా బాలపేట లో నిర్వహించిన పడిపూజకు భారీగా హాజరైన స్వాములు, అయ్యప్ప భక్తులు పంచామృతాలతో అయ్యప్ప స్వామి కి అభిషేకం, 18 మెట్ల పై పడి వెలిగించిన కోసూరి. నరసింహారావు స్వామితల్లాడ మండలం బాలపేట గ్రామం లో కోసూరి నరసింహ రావు స్వామి ఈ సంవత్సరం తో 18 సార్లు అయ్యప్ప మాల ధరించారు.ఆ స్వామి 18 వ పడి సందర్భంగా కార్తీక సోమవారం రాత్రి గ్రామం లో అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. తిరువూరు అయ్యప్ప స్వామి ఆలయ అర్చకులు పవన్ అయ్యగారు ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.పంచామృతాలతో అయ్యప్పకు అభిషేకం అయ్యప్ప 18 మెట్ల పై పడి వెలిగించడం, అత్యంత వైభవంగా కనువిని ఎరుగని రీతిలో శబరిమలై వెళ్లలేని వా రికి, శబరిమలలో అయ్యప్పకు ఏ విధంగా అయితే అభిషేక కార్యక్రమం జరుగుతుందో అదేవిధంగా బాలపేట గ్రామంలో కార్యక్రమం జరిగింది. ఈ మహా పడిపూజ కార్యక్రమం కు పెద్ద ఎత్తున స్వాములు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు హాజరవడం జరిగింది,ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథిగా భజన కార్యక్రమం కి భద్రాచలానికి చెందిన గణేష్ గురు స్వామి విచ్చేయడం జరిగింది.స్వాములు పేట తుళ్ళి ఆడుతూ భజనలు చేయడం జరిగింది.పడి పూజ అనంతరం వచ్చినటువంటి స్వాములకు, చుట్టుపక్కల గ్రామాల నుంచి విచ్చేసిన నటువంటి అయ్యప్ప భక్తులకు తీర్థ ప్రసాదాలు, అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు ఎర్రి. నరసింహ రావు, కొమ్మినేని రామయ్య, భూక్యా. బాలయ్య, ధూపాటి నరేష్ రాజు,బాలకృష్ణ,దుగ్గిదేవర. తిరుపతి రావు, గుడిపల్లి. సత్యం, ఈల ప్రోలు. వెంకట్ స్వామి, తదితరులు స్వాములు, అయ్యప్ప భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరైనారు.



## ఉపాధి శిక్షణతో యువత జీవనోపాధి సాధించాలి కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి గ్రామీణ యువత నైపుణ్యాలతోనే సాధ్యమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా యూనియన్ బ్యాంక్ (ఆర్ఎస్ఇటిఐ) ఆధ్వర్యంలో రంగంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఆర్ఎస్ఇటిఐ)ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతీ, యువకులు ప్రభుత్వం, బ్యాంకులు అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల పేద యువతకు ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించడం ద్వారా వారిని వ్యవస్థాపకులుగా, ఆర్థికంగా స్వావలంబులుగా తీర్చిదిద్దడమే ఈ సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. టైలరింగ్, మగ్గం వర్క్, బ్యూటీ పార్లర్, కంప్యూటర్ అప్లికేషన్స్, మోటార్ రిపేర్, అగ్రికల్చర్ ఎక్విప్‌మెంట్ ట్రైనింగ్ వంటి పలు రంగాల్లో శిక్షణ కార్యక్రమాలు అందిస్తున్నామని వివరించారు. శిక్షణ పూర్తి చేసిన వారికి స్వయం ఉపాధి ప్రారంభించేందుకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పిస్తామని కూడా కలెక్టర్ తెలిపారు.యువత నిరుద్యోగంగా కాకుండా స్వయం ఉపాధి దిశగా ఆలోచించి, కుటుంబాలతో పాటు సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ అపర్ణ రెడ్డి, రీసెట్ డైరెక్టర్ రాకేష్, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.






RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 12 నవంబర్ 2025



## మహేశ్వరం మార్కెట్ కమిటీల వేలం :కృష్ణనాయక్,సిహెచ్.యాదయ్య.

(ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 11:)మహేశ్వరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో వాణిజ్య సముదాయంలోని ఐదు కమర్షియల్ షాపుల వేలంపాట ఈరోజు నిర్వహించబడింది.ఈ సందర్భంగా ఎఎంసీ మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, వైస్ చైర్మన్ సిహెచ్.యాదయ్య పర్యవేక్షణలో ఐదు షాపులు ప్రాకతీయంగా ఎన్నుకోబడ్డాయి.ఎంపికైన వారు %-%షాప్ నం.1 %-% నరసింహ గౌడ్ ( ఓసి),షాప్నం.2 %-% లాజర్ ( ఎస్సీ),షాప్ నం.3 %-% మల్లేష్ (ఓసి),షాప్ నం.4 %-% గోపాల్ నాయక్ (ఎస్సీ),షాప్ నం.5 %-% శ్రీకాంత్ ( బీసీ).ఈ కార్యక్రమంలో చైర్మన్,వైస్ చైర్మన్‌లను శాలువా కప్పి సన్మానం చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ వేలంపాట ద్వారా నెలవారీగా రూ.53,650 ఆదాయం రావడం ఎంతో ఆనందంగా ఉంది.ఈ ఆదాయం వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి తోడ్పడుతుంది అని తెలిపారు.కార్యక్రమంలో డీ.డి.ఎం.ప్రసాద్ రావు (హైదరాబాద్),ఇబ్రహీంపట్నం సెక్రటరీ సంతోష్ కుమార్,మహేశ్వరం మార్కెట్ కమిటీ సెక్రటరీ సుజాత, సభ్యులు పాల్గొన్నారు.



## తల్లిదండ్రులను కోల్పోయిన యువకుడికి ఆర్థిక సాయం

గండీడ్, నవంబర్ 11 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లాగండీడ్ మండలం కొమ్మిరెడ్డిపల్లి గ్రామ యువకులు మానవత్వం చాటారు. గ్రామానికి చెందిన అశోక్ తల్లి శంకరమ్మ అకాల మరణం చెందడంతో అతడు తల్లిదండ్రులను కోల్పోయి ఒంటరిగా మిగిలిపోయాడు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలిసిన గ్రామ యువకులు ముందుకు వచ్చి ఆర్థిక సాయం చేశారు.గ్రామ యువత స్వచ్ఛందంగా నిధులు సేకరించి అశోక్కు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో. టైగర్ రవీంద్ర, శ్రీశైలం గౌడ్, బోయిని శ్రీనివాసులు, బోయినకుంట కేశవులు, తిరుపతయ్య, రాములు, శ్రీనివాసులు, గణేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.




## అందేశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన రాచకొండభార్గవ్

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మండల కేంద్రంలో జాతీయ రహదారిపై సోమవారం ఉదయం ఆకస్మాత్తుగా పరమపదించిన ప్రజా కవి తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత డా'అందే శ్రీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించిన యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచకొండ భార్గవ్. భార్గవ్ మాట్లాడుతూ ప్రజా కవి అందే శ్రీ మరణం తెలంగాణకు తీరని లోటు ఆయన కవిత్వాలు తెలంగాణ నలుమూల సుపరిచితం ఆయన భతికంగా మన మధ్య లేకపోయిన ఆయన కవిత్వాలు ద్వారా ఆయన ఎపుడు సజీవంగానే ఉంటారు అని తెలియజేశారు.ఈ క్రమంలో జవహర్ బాల్ మంచ కోఆర్డినేటర్ పెద్దగొని రమేష్ గౌడ్ యువజన యువజన కాంగ్రెస్ మునుగోడు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి చింతల రాజు,కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు చౌట లింగుస్వామి యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిలు వరకల రాము ఆవుల రాజు , పబతి వెంకటేష్ చింతల శివ ప్రసాద్ మలిగే మల్లేష్, తోరుపునూరి రవి గౌడ్ , తోరుపునూరి లింగుస్వామి , ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఉదరి శ్రీనివాస్ బోయ సంపత్ రాజు, ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షుడు బోయ నవీన్ , డాకోజు అజయ్,ఎర్ర శ్రవణ్ , దిలీప్ తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.



## కవి అందెశ్రీకి సీఎం రేవంత్

### సానుభూతికి ఉద్యమకారుల కృతజ్ఞతలు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం తెలంగాణ గీత రచయిత, సీనియర్ ఉద్యమకారుడు కవి అందెశ్రీ అకాల మరణం పట్ల ఓదెల మండలం కొలనూరు రైల్వే గేట్ వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో సంతాప సభ జరిగింది. రాష్ట్ర కన్వీనర్ గుండెటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ, కవిని ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన ఉద్యమకారులను గుర్తించి, మేనిఫెస్టోలో అంశం చేర్చడం సీఎం గారి సానుభూతి చిహ్నమని పేర్కొన్నారు. ఉద్యమకారుల పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కందుల సదాశివ్, కుంచం మల్లయ్య, కర్ర లక్ష్మారెడ్డి, పల్లపు కొమురయ్య, బొమ్మ కంటి రవి, దేవుడి రాజిరెడ్డి, బండారి చంద్రయ్య, కనుకుంట్ల కనకయ్య, కలవని మహేష్, మేరా శంకరయ్య, కర్క మోహన్ రెడ్డి, సదాకర్ రెడ్డి, గాజుల శివశంకర్, తుంగాని అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## అందెశ్రీకి నివాళులర్పించిన సీఎం రేవంత్ రెడ్డి

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ లో తెలుగు సాహిత్య లోకంలో అపూర్వమైన ముద్రవేసిన ప్రముఖ కవి రచయిత సాహిత్య వేత్త తన పాటల ద్వారా హృదయాన్ని కలిగించిన గొప్ప మహోన్నత వ్యక్తి అందెశ్రీ అకాల మరణం చెందడం పట్ల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి విచారం వ్యక్తం చేస్తూ ఆయన పార్థివ దేవానికి నివాళులర్పించడం జరిగినది.ఇంకా ఈ కార్యక్రమంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రెవిన్యూ శాఖ మంత్రి కొంగులేటిశ్రీనివాస్ రెడ్డి ,ఐటి కమ్యూనికేషన్ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ,లక్ష్మణ్ కుమార్ ,మేడ్చల్ నియోజక వర్గ ఇన్చార్జ్ వజ్రేష్ యాదవ్ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ అజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొనడం జరిగినది



## లింగాపురంపాడు గ్రామంలో మహాఅన్నదానం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం, లింగాపురంపాడు గ్రామంలో గల అభయాంజనేయస్వామి మందిరంలో కార్తీకమాసం మూడవ మంగళవారం సందర్భంగా అన్నదాన కార్యక్రమం జరిగింది.ఈసందర్బంగా ఇస్కాన్ టెంపుల్ నర్సాపురం (ఆంధ్రప్రదేశ్)నుండి గురువులు శ్రీ కృష్ణ దాస్ అభయాంజనేయస్వామిని దర్శించు కొన్నారు.చర్ల మండల ధర్మరక్షణ కమిటీ వారు శ్రీ అభయాంజనేయస్వామి వారికి తమపాకుల 16 అడుగుల గజమాల సమర్పించారు.గురువులు కృష్ణదాస్ అక్కడే నిర్మాణంలో గల శ్రీ కోదండరామాలయం సందర్శించి శ్రీ కోదండరామాలయ కమిటీ వారికి వారి యొక్క అమూల్యమైన సలహాలు అందించారు.



## విద్యుత్ ఉద్యోగుల సేవలు మానవాళికి నిదర్శనం

ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు జమ్మికుంట- పెద్దపల్లి ప్రధాన రోడ్డుపై ఏర్పడిన గుంతను తనుగుల సెక్షన్ కు చెందిన విద్యుత్ ఉద్యోగులు పూడ్చి సామాజిక స్పృహను చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే.. నాగంపేట గ్రామ కూడలి దగ్గర ప్రధాన రహదారిపై ఈ మధ్య వర్షాలకు పెద్ద గుంత ఏర్పడింది. ఈ మార్గంలో ప్రయాణిస్తున్న కొంతమంది ద్విచక్ర వాహనదారులు రెండు మూడు సార్లు ప్రమాదాలకు గురయ్యారు. చీకటి సమయంలో వంపుగా ఉండటంతో గుంత సరిగా కనిపించడం లేదు. ఇక్కడే ఓ బేకరి, టీ స్టాల్ ఉండటంతో విద్యుత్ ఉద్యోగులు కాసేపు ఇక్కడికే వచ్చి అల్పాహారం తీసుకుంటూ ఉంటారు. ఈ నేపథ్యంలో బేకరి రవి గుంతను పూడ్చేందుకు విద్యుత్ ఉద్యోగుల సహాయాన్ని అభ్యర్థించగా, వారు సరే అన్నారు. వెంటనే జమ్మికుంట సబ్ డివిజన్, తనుగుల సెక్షన్ కు చెందిన ఉద్యోగులు గుంత పూడ్చడానికి అవసరమైన కంకర, ఇసుక, సిమెంట్ ను సేకరించి తీసుకు వచ్చి మంగళవారం మధ్యాహ్నం లంచ్ అవర్స్ సమయంలో పూడ్చివేశారు. వీరు చేసిన పనికి స్థానికులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజిగిరి షరీఫ్ లైన్ మెన్ విజ్జిగిరి అంజయ్య, ఏఎల్ఎం రమేష్ బాబు, ఏఎల్ఎం బీ. సతీష్, రమేష్ అన్నాన్డు బేకరి రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలియూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్

ప్రజా గొంతు కా న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు గొంతు కా న్యూస్ ఈ రోజు జమ్మికుంట పట్టణంలోని జడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాలను అధికారులతో కలిసి యువజన కాంగ్రెస్ నాయకులు పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో, ఎంఈఓ అధికారులకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపెల్లి నాగరాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సజ్జు మాట్లాడుతూబీప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలని, వారికి పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించడంలో ఎటువంటి అలసత్వానికి అధికారులు తావు ఇవ్వవద్దని సూచించారు. విద్యాధికారులు తరచూ పాఠశాలలు తనిఖీ చేయాలని తెలిపారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఉదాశీనంగా వ్యవహరించే అధికారులు,సిబ్బందిపై ప్రభుత్వ చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రుజువైతే వారిని విధుల నుంచి తొలగించేందుకు ప్రభుత్వం వెనకాడదని అన్నారువిద్యార్థులకు మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో, వేల సంఖ్యలో ఉపాధ్యాయుల




నియామకాలు చేపట్టడంతో పాటు వారికి పౌష్టికాహారం అందించేందుకు డైట్ ఛార్జీలు పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా బుడిగె శ్రీకాంత్ గుర్తు చేశారు. విద్యార్థుల విషయంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ, కొందరి సిబ్బంది నిర్లక్ష్యం వల్ల అప్రతిష్టపాలుకు దారితీస్తుందని, అటువంటి శక్తుల విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని, బాధ్యులైన వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ పట్టణ అధ్యక్షులు బండి పవన్, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు వినయ్, శ్యామ్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శి అజయ్, నాయకులు లక్ష్మణ్, గణేష్, ఆయుబ్, అఫ్రోజ్ తదితరులు ఉన్నారు.



# ఆటోలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గం లోని ఆటో డ్రైవర్లకు 50 మందికీ ప్రభుత్వ స్కీం జీవో నెంబర్ 263కింద వచ్చిన కొత్త ఆటోలను బి ఆర్ టి యు కాప్రా అధ్యక్షులు రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి విచ్చేయడం జరిగినది. ఈ సందర్భంగా లబ్ధిదారులకు శాలువా కప్పిఆటోలను అందించడం జరిగినది ఇంకా ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య,కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి,హమాలీ శ్రీనన్న ,బి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి మహేష్ దేశపాక్, వర్కింగ్ ప్రెసిడెంట్ పాండు నాయక్, సి హెచ్ సాయి కుమార్, సిహెచ్ శ్రీనివాస్ యాదవ్,శ్రీరామ్ నాయక్, ఎర్రం శ్రీనివాస్, గోపాల్,తదితరులు పాల్గొన్నారు.

# ఎక్స్లెంట్ స్కూల్-ఎమిలీ పబ్లిక్ స్కూల్ పై విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు అశ్వాపురం మండలం కేంద్రంలో



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/11 విద్యాశాఖ అధికారి ( ఎంఈఓ ) ను కలిసి వినతి పత్రం ఇచ్చిన మాల మహానాడు జిల్లా కార్యదర్శి సహాయ కార్యదర్శి కాల్వ సంసోను మేకల భాస్కర్..అశ్వాపురంలో నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలు అయిన ఎమిలి పబ్లిక్ స్కూల్ మరియు ఎక్సలెంట్ స్కూల్ ఈ రెండు స్కూల్స్ సరైన వసతులు కల్పించకుండా ఆధారాలు లేని ధ్రువ పత్రాలతో పాఠశాలలు నడిపిస్తున్నట్టు మా దృష్టికి రావడం జరిగింది దానికి సంబంధించిన వివరాలు కావాలని ఏ విధమైన పత్రాలతో అనుమతి తీసుకుని స్కూల్స్ నడిపిస్తున్నారని పూర్తి సమాచారం కావాలని మండల విద్యాశాఖ అధికారి జి వీరస్వామి గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది..

# సిపిఎం నుండి 35 కుటుంబాలు సిపిఐ లో చేరిక





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని తేగడ పంచాయతీలో గల జంగాలపల్లి.లోని గ్రామస్తులు.సిపిఐ పార్టీ పట్ల ఆకర్షితులై.సిపిఐ.రాష్ట్ర కార్య వర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు. సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆడగర్ల తాతాజీ మండల కార్యదర్శి నుప పోతయ్య సహాయ కార్యదర్శులు కోటి ముత్యాలరావు.చల్లా లక్ష్మీనారాయణ మండల్ ఆర్గనైజర్ ఎస్.కె.జాకీర్ హుస్సేన్.మండల కార్యవర్గ సభ్యులు. కోడి రెక్కల రాజారావు.ఉప్పులూరి నాగరాజు.ఉప్పులూరి వెంకట నరసమ్మ. కోట శంకర్. సమక్షంలో35.కుటుంబాల వారు సిపిఎం నుండి సిపిఐ లో చేరారు. ఈ సందర్భంగా కల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పెద్ద ఎత్తున జంగాలపల్లి లో 35 కుటుంబాల వారు సిపిఎం నుంచి సిపిఐ లో చేరటం అభినందనీయమని అన్నారు.ఈ సందర్భంగా చేరిన వారికి కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు.కమ్యూనిస్టు పార్టీ అంటే నలుగురికి ఆదర్శంగా నిలవాలని.కమ్యూనిస్టు పార్టీ నిత్యం పేద ప్రజల అభివృద్ధి చేయంగా ప్రజలతో మమేకమై ముందుకు సాగుతుందని అందుకే కమ్యూనిస్టు పార్టీ పుట్టి వందేళ్ళయినా చెరగని ముద్ర వేసుకుందని ఈ వందేళ్ళ చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ శత జయంతి ఉత్సవాలు డిసెంబర్ 26న ఖమ్మం లో జరుపుకోవాలని ఈ భారీ బహిరంగ సభకు దేశ నలుమూలల నుండి 5 లక్షల మంది 45 దేశాల నుంచి ప్రతినిధులతో పెద్ద ఎత్తున భారీ బహిరంగ సభ జరగబోతుందని ఈ సందర్భంగా తెలిపారు. పార్టీలో చేరిన వారు. వాన రాశి సారయ్య వానరాశి జంపయ్య ఆధ్వర్యంలో.వాన రాసి సమ్మక్క.భద్రమ్మ.వెంకన్న.రంబాయమ్మ బాబు .సారమ్మ.ధనలక్ష్మి.వెంకటయ్య.సమ్మక్క.సిరిగిరి.రాంబాబు.పద్మ. పెద్దిరాజు సుశీల సాయిలు,పోచమ్మ గగనం.రాజు. లక్ష్మీ.బాబు.రజిత.సమ్మక్కచింతల .నరసింహం.భాగ్యలక్ష్మి.రాజు.లక్ష్మీ హరికృష్ణ.ఈశ్వరి.వానరాశి. కృష్ణ. లక్ష్మి.రమేష్.అనూష.సిరిపాటి.అచ్చయ్య. పెంటమ్మ.ముత్యారు.లక్ష్మీ.మల్లేష్.నాగ దుర్గ.సుబ్బారావు.రేణుక. రేవెల్లి.వీరబాబు.జ్యోతి. తూర్పాటి.రాములు.ఎల్లమ్మ.రవి. సరిత.చింతల.నాగేష్ కళ్యాణి.మణెమ్మ .శంకర్ నాగమణి.వాన రాషి సురేష్.భాగ్యలక్ష్మి. శంకర్.సాయమ్మ.గగనం.శివాజీ. మిర్యాల.సమ్మయ్య.సమ్మక్క తదితరులు చేరారు.

# ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు



ప్రజా గొంతుక ప్రతినిధి /నల్లబెల్లి (నవంబర్ 11) :వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నాగరాజు పల్లి గ్రామం పరిధిలోని పంతులుపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రాష్ట్రీయ బాల స్వస్థ (ఆర్ బి ఎస్ కే) కార్యక్రమంలో సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ వి.భవిత, డాక్టర్ డి.స్వర్ణలత ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. జలుబు, దగ్గు, జ్వరంతో బాధపడుతున్న విద్యార్థులకు ఆరోగ్యపరంగా పలు సూచనలు చేసి, మారుతున్న వాతావరణ పరిస్థితులలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇంటి వద్ద పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ బి ఎస్ కే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వి.భవిత మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటే చదువులో రాణించగలడానికి అవకాశం ఉంటుందని, చిన్నతనం నుండే పరిశుభ్రత పాటిస్తూ పోషకాహారం తీసుకోవడం వల్ల పిల్లలు ఎదుగుదలతో పాటు జ్ఞాన సమపార్జనకు ఆరోగ్యం సహకరిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంతులుపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్ణ కంటి రామ్మూర్తి, సహోపాధ్యాయులు కూనమల్ల రాజన్ బాబు, ఆర్ బి ఎస్ కే ఫార్మసిస్టు స్మిత, ఏఎన్ఎం జులేఖ పాల్గొన్నారు.



# ప్రజల కోసం పోరాడే కమ్యూనిస్టులకు అధికారం ఇవ్వండి

జాన్ వెస్లీ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వలిగొండ నవంబర్ 11 ప్రజా గొంతుక ప్రతినిధిసిపిఎం పార్టీ పరిపాలిస్తున్న కేరళ రాష్ట్రంలో పేదరికం లేకుండా నిర్మిలించిందని మరి దేశంలో సిపిఎంకు ప్రజలు అధికారం ఇస్తే దేశమే పేదరికం లేని దేశం గా మారుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు సోమవారం రాత్రి మండలంలోని వర్కట్పల్లి గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ గూడూరు బుచ్చిరెడ్డి పేరుతో నిర్మించిన స్మారక భవనాన్ని ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టులకు అవకాశం ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జాంగిర్ పాల్గొనగా సభకు సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి గూడూర్ బుచ్చిరెడ్డి అధ్యక్షత వహించగా సిపిఎం రాష్ట్ర నాయకులు బీజీ నర్సింహారావు మాటూరు బాలరాజ్ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మద్దెల రాజయ్య గణపతి రెడ్డి గుమ్మిడి లక్ష్మారెడ్డి తుర్కపల్లి సురేందర్ వెంకట్ రెడ్డి కవిటి సురేష్ లింగం వేముల నాగరాజు రవీందర్ రెడ్డి నరసింహ మారయ్య వెంకటేశం కిష్టయ్య రాములు లచ్చయ్య విజయలక్ష్మి లక్ష్మమ్మ కృష్ణవేణి సిరిపంగి స్వప్న తదితరులు పాల్గొన్నారు



# బెల్లి శ్రీశైలం పార్థివ దేహానికిపూలమాలవేసి నివాళులు అర్పించిన పినపాక. పాయం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/11అశ్వాపురం మండలంఆనందపురం గ్రామంలో మంగళవారం ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ బెల్లీ శ్రీశైలం కొంత కాలంగా అనారోగ్యానికి గురై మృతి చెందిన విషయాన్ని తెలుసుకుని వారి నివాసానికి వెళ్ళి బెల్లి శ్రీశైలం పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య ఓరుగంటి రమేష్,ఊస అనిల్ కుమార్,లంకమల్ల కొండలరావు,తూము పెద్ద వీరరాఘవులు,ఆవుల రవి,లంకమల్ల రమేష్,బెల్లి బాబూరావు,రావులపల్లి నరసింహారావు,కుర్రం నరసింహారావు,కందుల లక్ష్మణ్, గొల్లపల్లి నరేష్, వేముల విజయ్ ఎస్.కె మోసీన్,బెల్లి పురుషోత్తం,మోత్కురి పుచ్చయ్య,నాగులరమణయ్య, నాగయ్య,పోడియం రమేష్,సోడె రాజు,కనకట్ల రామారావు,దాసరి నరసింహారావు,వల్లపు వెంకన్న,ముక్కెర మల్లయ్య,జానపాటి నటశేఖర, మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ ఆక్రోష సభను విజయవంతం చేయాలి

– బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా కో ఆర్డినేటర్ మైదం రవి. 42 శాత%శీ% బీసీ రిజర్వేషన్లు తొమ్మిదో షెడ్యులో చేర్చాలి..మైనార్టీ ఆత్మకూరు మండల అధ్యక్షులు మొహమ్మద్ కాజా.ప్రజా గొంతుక ప్రతినిధి / ఆత్మకూర్ (నవంబర్ 11) హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలు అమలు వైఫల్య మోసాలపై 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి ఆధ్వర్యంలో " బీసీ ఆక్రోష సభ "ఈనెల 15 తారీఖు నాడు కామారెడ్డి జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని ఆ సభను విజయవంతం చేయాలని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ హనుమకొండ జిల్లా కో ఆర్డినేటర్ మైదం రవి పిలుపునిచ్చారు.ఆత్మకూర్ మండల అధ్యక్షులు బాగాజీ రజనీకాంత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆక్రోష సభ కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మైదం రవి మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి లో ఇచ్చిన హామీలు, 42% బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి వాటిని అమలు చేయకుండా మోసం చేశారని మండిపడ్డారు. బీసీ 42% రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్లో పెట్టకుండా కేంద్ర బిజెపి ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షంలో ఉండి బీసీ రిజర్వేషన్ల మీద మాట్లాడకపోవడం సిగ్గుచేటు అని అన్నారు .మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీల రిజర్వేషన్ల పట్ల నోరు ఎందుకు మెదపడం లేదని ప్రశ్నించారు.ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డి కరేషన్లో బీసీ బడ్జెట్లో ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి, రెండు వేల కోట్లు మాత్రమే చేశారని మండిపడ్డారు. ఇంతవరకు బడ్జెట్లో కేటాయింపులు చేయకుండా మోసం చేసిందన్నారు. కార్పొరేషన్ చైర్మన్లు, సివిల్ కాంట్రాక్టర్లు , సీఎం ఫేసీలో కూడా బీసీలకు ప్రాధాన్యతను కల్పించడం లేదని ప్రశ్నించారు.బిజెపి కాంగ్రెస్ బిఆర్ఎస్ మూడు పార్టీలు బీసీల రిజర్వేషన్లు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో ప్రాతినిధ్యం లేకుండా కుట్ర పన్నుతున్నాయని మండిపడ్డారు. జస్టిస్ ఈశ్వరయ్య,రిటైడ్ ఐఏఎస్ టి చిరంజీవులు, డా, విశారదన్ మహారాజ్ గారి ఆధ్వర్యం లో జరుగబోయేకామారెడ్డి ఆక్రోశ సభకు ఆత్మకుర్ మండలం వ్యాప్తంగా ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్టీ జేఏసీ జిల్లా నాయకులు ఎస్.కె సలీం పాషా, సయ్యద్ ఆఫ్రిడ్, ఎస్డి చేరు హలి వహీద్ బాయ్,తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులేని మరియు అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రయివేట్ స్కూల్ ల పైన చర్యలు తీసుకోవాలి.



డిఇఓ గారికి వినతి -బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య. గద్వాల జిల్లా కేంద్రం లోని డీఈఓ గారిని కలిసి చర్యలు తీసుకోవాలి అని వినతి పత్రం ను ఇవ్వడం జరిగింది.ధరూర్ మండలంలోనిస్కూల్ కి అనుమతి లేకుండా నడుపుతున్నారు వాటిపైన చర్యలు తీసుకోవాలి అదేవిధంగా గద్వాల మండలం లోని వీరపురం దగ్గర స్కూలు లో అధిక ఫీజులు వసూలు చేస్తూ నర్సరీ క్లాస్ కి 40 వేలు మరియు ఏడో తరగతికి 70 వేల రూపాయలు భారీగా దోపిడీ చేస్తూ వసూలు చేస్తున్నారు. దీనిపైన కూడా తక్షణమే చర్యలు తీసుకోవాలి.ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ..జిల్లాలో అనుమతులు లేకుండా కొత్త స్కూలు పుట్టగొడుగుల పుట్టుకొస్తూ కేవలం విద్యను వ్యాపారం చేయడానికి మాత్రమే వాటిని నిర్వహి స్తున్నారు అటువంటి వాటిపైన తక్షణమే కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్.అదేవిధంగా జిల్లాలోని చాలా స్కూల్ కార్పొరేట్ స్థాయిలో పేర్లు పెట్టుకొని కేవలం విద్యను వ్యాపారంగా మార్చుకోవడానికి లు దేశ స్కూలు, ఇంటర్నేషనల్ స్కూల్స్, నేషనల్ స్కూల్స్, ఆక్స్ఫర్డ్ స్కూల్ అని పేర్లు పెట్టుకుంటూ లక్షల లక్షలు వసూలు చేస్తున్నారు ఆస్కుల పైన కూడా ఆ కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.జోగులాంబ గద్వాల జిల్లాలో విచ్చలవిడిగా విద్యను వ్యాపారంగా మార్చుకుంటున్నారు. ఆ స్కూల్ లలో విద్యా ప్రమాణాలు లేకున్నా కూడా వాటికి రంగులు వేసి వ్యాపారంగా చేసుకుం టున్నారు. విద్యార్హత లేని టీచర్లు, మౌలిక సదుపాయాలు లేవు, బాత్రూమ్స్, టాయిలెట్స్ లేవు, ఇరుకైన తరగతి గదుల గల పాఠశాలలు, అట స్థలాలు లేని స్కూలు ఫీజులు మాత్రం లక్షల్లో వసూలు చేస్తూ నడిగడ్డ ప్రజల రక్తాన్ని పీల్చుక తింటున్నారు. వీటిపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నరసింహులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# హాలియా మున్సిపాలిటీ లో విద్యుత్ సరఫరా నిలిపివేత....



ధనరాజ్ కుమార్ ఏఈ, విద్యుత్ శాఖ, హాలియాప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ షేక్ షాకీర్: హాలియా :నవంబర్:11 తేదీ:12/11/2025 బుధవారం నాడు హాలియా టౌన్ నందు సెంట్రల్ లైటింగ్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తున్నందున 33/11 కే విహాలియా సబ్స్టేషన్ నందు 11 కే వి హాలీయా టౌన్ పరిధిలోని అన్ని ప్రాంతాలకు ఉదయం 9:30గంటల నుండి సాయంత్రం 3గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. కావున గృహ , వాణిజ్య మరియు పరిశ్రమల వినియోగదారులు, విద్యుత్ సిబ్బందికి మరియు అధికారులకు విద్యుత్ అంతరాయానికి సహకరించగలరని కోరుచున్నాను.ఖ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 12 నవంబర్ 2025

# రైతుల వ్యవసాయ క్షేత్ర ప్రదర్శన




తరిగొప్పుల, నవంబర్ 11, ప్రజాగొంతుక తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకంగాచేపట్టిన నాణ్యమైన విత్తనం రైతుకు నేస్తం అనే నినాదంతో పోతారం గ్రామం లో నూతన వంగడాల విత్తనోత్పత్తి చేస్తున్న రైతుల పొలాల్లో మంగళవారం శాస్త్రవేత్తలు జిల్లా క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టర్ బి.మాధవి మాట్లాడుతూ రైతులు ప్రైవేట్ కంపెనీల మాయలో పడి అధిక ధరకు నకిలీ విత్తనాలను కొనకుండా నాణ్యమైన విత్తనాన్ని తామే పండించుకోవచ్చని తెలిపారు. అనంతరం రైతులు స్వయంగా పండించిన నూతన వంగడాల వరి విత్తన ఉత్పత్తి చేసిన క్షేత్రాలను సందర్శించారు. కార్యక్రమం లో శాస్త్రవేత్తలు డా. విశ్వతేజ, డా. శ్రవణ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి మనోహిత్ గారు, ఏఈవో రేష్మ , రైతులు పాల్గొన్నారు.

# గువ్వలదిన్నె గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో



-పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు

జోగులాంబ గద్వాల జిల్లా కేటీ దొడ్డి మండలం గువ్వలదిన్నె గ్రామంలో మంగళ వారం పశు సంవర్ధక శాఖ సిబ్బంది పాడి పశు వులకు ప్రభుత్వ ఉచిత గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పశు వైద్య సిబ్బంది వెంకటేష్ ఎల్ ఎస్ ఏ,భీమయ్య ఓఎస్, గోపాల మిత్ర వెంకటేష్, ఎమ్మార్పీఎస్ మండల నాయకుడు జంబయ్య మరియు పాడి పశువు రైతులు పాల్గొన్నారు.



# పేకాట రాయుళ్ల అరెస్ట్

ప్రజా గుంతక ప్రతినిధి / ఆత్మకూర్ (అక్టోబర్ 11) :హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ గ్రామంలో పేకాట ఆడుతున్న నలుగురు పేకాటరాయుళ్లను ఆత్మకూరు పోలీసులు అరెస్ట్ చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు వంగర రాజీవ్ ఇంటి ముందు జరుగుతున్న పేకాట స్థావరంపై దాడి నిర్వహించారు. ఈ దాడిలో రూ. 8,160 నగదు మరియు 52 ప్లేయింగ్ కార్డులను స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి అనంతరం పోలీస్ స్టేషన్ కు తరలించి వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ సంతోష్ తెలిపారు.

# సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేద్దాం

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం :పీడిత, తాడిత ప్రజల జీవితాలకు భరోసా కల్పించేందుకు దేశ స్వతంత్రానికి ముందే ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత వసంత ముగింపు సభ డిసెంబర్ 26న ఖమ్మం కేంద్రంగా జరగనుందని, ఈ బహిరంగ సభను



జయప్రథం చేసేందుకు ప్రతీ ఒక్కరూ పాటుపడాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రవికుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం లక్ష్మీనగరం పార్టీ కార్యాలయంలో సిపిఐ కౌన్సిల్, కార్యవర్గ సమావేశం మండల సహాయ కార్యదర్శి కాక వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతగడ్డపై కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి ఈ డిసెంబర్ 26 నాటికి వందేళ్లు పూర్త వుతుందని, దేశ స్వతంత్ర సంగ్రామంలో బానిస సంకెళ్ల నుండి భరత మాత విముక్తి కోసం కమ్యూనిస్టు కార్యకర్తలు అలుపెరగని పోరాటాలు చేశారన్నారు. భగత్ సింగ్ లాంటి యువ కిషోరాలు నమ్మిన సిద్దాంతం కోసం ఉరి కొయ్యలను సైతం ముద్దాడారని గుర్తు చేశారు. ఆనాటినుండి నేటి వరకు పీడత ప్రజల పక్షాన నిలబడింది ఎర్రజెండా మాత్రమే అని, ఎర్రజెండాల పని అయిపోయిందని అవహేళన చేసిన వారికి ఈ శతవసంత ఉత్సవాల బహిరంగ సభ గుణపాఠం కావాలన్నారు. 40 దేశాల నుండి కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధులు, మేధావులు, కవులు, కళాకారులు ఉత్సవ ముగింపు సభకు తరలివస్తున్నారని, ఈ బహిరంగ సభను మరింత ఎరుపెక్కించేందుకు మండల నలుమూలల నుండి వేలా దిగా ప్రజలను తరలించాలని కోరారు. 5 లక్షల మందితో ఖమ్మం కేంద్రంగా జరిగే ఉత్సవాల ముగింపు సభ దేశానికే గర్వకారణం కానుందన్నారు. ఎర్రజెండా నీడలో అమరులైన ప్రతీ ఒక్కరికీ ఈ శతవసంత ఉత్సవం అంకితం కావాలని ఆకాంక్షించారు. అనంతరం ఈ మహాసభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బొల్లోజు వేణు,సహాయ కార్యదర్శి తాటిపూడి రమేష్ సీనియర్ నాయకులు నోముల రామిరెడ్డి కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు ,పాయం ఎర్రయ్య పాయం రాజు, గొంది నాగేశ్వరరావు, కొరస కోటేష్, రాచకొండ సురేష్, బొనగాల లింగయ్య, రాజిరెడ్డి పొడియం మనీందర్, అంజిరెడ్డి, చెంచల కృష్ణ,పెనుబల్లి లక్ష్మీబాయి, కారం రమణమ్మ,కొమరం బాలకృష్ణ, తాటి నాగేశ్వరరావు, కోడి నాగేశ్వరరావు, కుంజ సత్తిబాబు, మడక ముత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.



# శ్రద్ధాంజలిఘటించిన.అశ్వాపురం మండల బిఆర్ఎస్పార్టీ నాయకులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/11 ఆనందపురం గ్రామంలో బెల్లి శ్రీశైలం ( మాజీ కో ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్) మృతి చెందారు అనే విషయాన్ని తెలుసుకొని వారి స్వగృహం నాకు వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం బెల్లి శ్రీశైలం సామాన్య రైతు కుటుంబంలో జన్మించి అందరితో కలియుగ ఉండేవాడు ఆయన ఈరోజు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. కోడి అమరేందర్ యాదవ్. బిఆర్ఎస్పార్టీ నాయకులుఈ కార్యక్రమం లో అశ్వాపురం మండల బిఆర్ఎస్పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్,మండల . ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,సీనియర్ నాయకులు దైదా నారాయణరెడ్డి,సుదిరెడ్డి గోపిరెడ్డి,గొలగూడెం మాజీ ఉప సర్పంచ్ బొల్లినేని గణేష్,మాజీ ఏఎంసి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుంపెనా శ్రీను,ముత్యాల నరసింహారావు,నరసయ్య,దేవనబోయిన మహేష్,కడారి నవీన్,మందటి లక్ష్మణరావు,కాట్రాజు కొండలు తదితరు నాయకులు పాల్గొన్నారు.



# ప్రజాకవి అందెశ్రీ మరణం బాధాకరం

రాష్ట్రీయ దళిత సేన జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్కుత్బుల్లాపూర్ నవంబర్ 11 ( ప్రజా గొంతుక ) తెలంగాణ రాష్ట్ర ప్రజల బతుకులను పాటగా రాసిన మహాకవి సహజ కవి అందెశ్రీ మృతి కవి,కళారంగానికి ఎంతో బాధాకరమని రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ విచారం వ్యక్తం చేశారు. మంగళవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి మగ్దూంనగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రజా కవి అందెశ్రీ కి శ్రద్ధాంజలి ఘటిస్తూ ప్రజాసంఘాలు దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్. బుధాల అమర్ బాబు,కూకట్పల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి.సంజీవరావు తోపాటు పలువురు కవి అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనజీవన పాటలు వ్రాసి ప్రజలను చైతన్యం చేసి మాయమైపోతున్నాడమ్మా.. మనిషన్న వాడు,కొమ్మ చెక్కితే బొమ్మరా..తిరిగి మొక్కితే అమ్మరా..తెలంగాణ ఉద్యమంలో ప్రజలను చైతన్యం చేసి జయ జయహే తెలంగాణ..జనని జయకేతనం..అంటూ తెలంగాణ గీతాన్ని తెలంగాణ ప్రజలకు అందించిన ప్రజాకవి అందె శ్రీ మరణం తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ, కాంగ్రెస్ యువజన నాయకులు గూడ సాయి ప్రవీణ్ గౌడ్,నాయకురాళ్లు గడ్డమీది కలమ్మ,సిహెచ్.లక్ష్మి,జయ,మంగమ్మ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.




# అందెశ్రీ మృతి సాహితి లోకానికి తీరని లోటు

బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ భద్రబోయిన సైదులుప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 11)సూర్యాపేట:అందెశ్రీ మృతి సాహితి లోకానికి తీరని లోటు అని బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ భద్రబోయిన సైదులు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద వారి చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందెశ్రీ కుటుంబానికి సూర్యాపేట బీసీ జేఏసీ తరఫున ప్రగాఢ సానుభూతి తెలిపారు. చిన్ననాటి నుండే సాహిత్య లోకానికి చేరువై ప్రకృతి ఒడిలో ఓనమాలు దిద్ది ప్రకృతి కళాభిపాపిగా ఎదిగిన తీరు ఈ సమాజానికి ఆదర్శప్రాయమని కొనియాడారు. వారు రచించినటువంటి రచనలలో పేరుందిన జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించడం వారికి ఇచ్చినటువంటి బిరుదని అన్నారు. ఏదైతే కలలుగన్నారో వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తూ బీసీ జేఏసీ పక్షాన ముందుకు సాగుతామని తెలిపారు. రచనల ద్వారా సాహిత్యం ద్వారా సినీ పరిశ్రమలో,ఈ సమాజం పట్ల వారికున్నటువంటి చిత్తశుద్ధిని చూపుతూ వారి యొక్క అక్షర అల్లికలు బడుగు బలహీన వర్గాలకు చెందినటువంటి ప్రజల అభివృద్ధి కోసం వారు రచించినటువంటి సాహిత్యం తేటతెల్లమవుతుంద అన్నారు. మామూలు తాపీ మేస్త్రి నుంచి గౌరవ డాక్టరేట్ గా ఎదిగిన వ్యక్తి అని అన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని నాయకులు ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు భారీ అశోక్,బీసీ జేఏసీ జిల్లా నాయకులు దుర్గం ప్రసాద్, రాజు, గణేష్, రమేష్, వెంకన్న, కిరణ్ చారి, నాగేంద్రబాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలు - ఆర్థిక మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్),కోరుట్ల ఆర్బిఐ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం మేడిపల్లి వారి ఆధ్వర్యంలో కోరుట్ల మండలంలోని అయిలాపూర్ గ్రామంలో సైబర్ నేరాలు -ఆర్థిక మోసాలు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఎంపిడివో రామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ఎక్కువగా యువత సైబర్ నేరాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్ అప్స్ వల్ల సైబర్ నేరాలకు గురవుతున్నారని, ముఖ్యంగా ఏపీకే ఫైల్స్ ని డౌన్లోడ్ చేయవద్దని సూచించారు. ఎస్సై రామచంద్రం మాట్లాడుతూ డిజిటల్ అరెస్ట్ అంటూ వచ్చే కాల్స్ కి బయపడవద్దని,యువత గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు ఆకర్షితులవున్నారని, ఎటువంటి లోన్ యాప్స్ లో లోన్ తీసుకుని జీవితాలను దుర్భరం చేసుకుంటున్నారని అన్నారు. మీకు సైబర్ మోసానికి గురి అయినట్లు తెలిసిన వెంటనే 1930 నెంబర్ కు కాల్ చెయ్యాలని అన్నారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజరు శ్రవణ్ మాట్లాడుతూ ఫెక్ ప్రొఫైల్స్ పెట్టుకుని కొంతమంది తెలిసిన వాళ్ళలా మాట్లాడుతూ యూపీఐ ల ద్వారా డబ్బులు అడిగితే పంపవద్దని సైబర్ మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేస్తే డబ్బులు వెనక్కి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని,1930 నెంబర్ అందరూ గుర్తుంచుకోవాలని అన్నారు. ఎపిఎమ్ సమతా మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు ఆన్లైన్ ప్లాట్ ఫామ్ ద్వారా డబ్బులు అడిగితే పంపవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రామకృష్ణ , ఎస్సై రామచంద్రం ,తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజరు శ్రవణ్ , ఎపిఎమ్ సమతా , మాజీ సర్పంచ్ పిడుగు సందయ్య , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొంతం రాజం , కాంగ్రెస్ నాయకులు నగునూరి గంగాధర్, ప్రొఫెసర్ అర్చన , అసిస్టెంట్ ప్రొఫెసర్ రత్నాకర్ ,పంచాయతీ కార్యదర్శి నవీన్ , కారోబార్ అశోక్ ,అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు నాగేంద్ర ప్రసాద్, నవీన్,ప్రజలు, విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.

# క్యాన్సర్,బాధితకుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన...

గద్వాలసోషల్,రెస్పాన్సిబిలిటీ టీం సభ్యులుప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దులదేవేందర్,రెడ్డిజోగులాంబ గద్వాల జిల్లా జోగులాంబగద్వాలజిల్లా ఇటిక్యాల మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన జి రామేశ్వర్ రెడ్డిది బీద కుటుంబం. ఈయనకుభార్యముగ్గురుపిల్లలు. ఇద్దరుకూతుళ్లుఒకకుమారుడు. ఈయన ఎర్రవల్లిచౌరస్తాలో చిన్నహోటల్,నిర్వహిస్తూజీవనంకొనసాగిస్తున్నసమయంలోక్యాన్సర్ వ్యాధితోబాధపడుతూ,అనారోగ్యంతోఅక్టోబర్15. 2025మరణించడంజరిగింది. రామేశ్వర్ రెడ్డి దహన సంస్కారాలకు కూడా డబ్బులు లేకపోవడంతో గ్రామస్తులంతా ఏకస్తులై వారిసహకారంతోదహన సంస్కారాలు,నిర్వహించడం జరిగింది. ప్రస్తుతం వారికుటుంబం తీవ్రదయనీయపరిస్థితుల్లో



ఉన్న సందర్భంలో ఆయన చిన్న కూతురు కూడాతీవ్రమైనఅనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స చేసుకుంటున్న తరుణంలో కుటుంబ పోషణనిర్వహించుటకు చాలా ఇబ్బందిగా ఉన్న తరుణంలో రామేశ్వర్ రెడ్డిభార్యసోషల్,మీడియాలోవిషయంతెలుసుకుని గద్వాల సోషల్ రెస్పాన్సిబిలిటీటీం,సభ్యులను ఆశ్రయించగా వారుతిమ్మాపురంగ్రామం కు వెళ్లి, రామేశ్వర్ రెడ్డికుటుంబాన్నిపరామర్శించి,సామాజికబాధ్యతగాభావించిటీంసభ్యుల చేతుల మీదుగా రూ 42000లరూపాయలను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలోయుగంధర్ రెడ్డి సంజీవ్, వసంత్, సత్యనారాయణ,అశోక్ తదితరులుపాల్గొన్నారు





# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కార్తీక మాసవనభోజనాలు


కుత్బుల్లాపూర్ నవంబర్ 11 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరిగుట్ట శ్రీ వాసవికన్యకాపరమేశ్వరిఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు పార్శి ప్రకాష్ గుప్తా, ప్రధాన కార్యదర్శి తేరాల శ్రీనివాస్ గుప్తా పర్యవేక్షణలో దుండిగల్ లోని సుందర చైతన్య ప్రాంగణ తోటవనంలో వనభోజన సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఉసిరి చెట్టుకు పూజ చేసి సామూహిక సత్యనారాయణ వ్రతం,మహిళలు కార్తీక దీపాలు వెలిగించారు. భోజనాల అనంతరం పలువురు దంపతులు,చిన్నారులు ఆటపాటలు,సాంస్కృతిక ప్రదర్శనలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఉప్పల చంద్రశేఖర్ గుప్తా,కుత్బుల్లాపూర్ మండల మహాసభ కార్యదర్శి దారం ఇంద్రసేన గుప్తా, శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయ ఫౌండర్ చైర్మన్ రేగూరి ప్రవీణ్ గుప్తా,జగద్గిరిగుట్ట ఆర్యవైశ్య సంఘం కోశాధికారి అన్నయ్య గుప్తా,యూత్ అధ్యక్షులు పబ్బా నరేష్ కుమార్ గుప్తా,ప్రధాన కార్యదర్శి లింగ వేణుగోపాల్, కోశాధికారి రమాకాంత్, నిర్వహణ బాధ్యతలు మేఘమాల తీసుకున్నారు. మహిళా విభాగం నాయకురాళ్ళు జయశ్రీ, జిల్లా లత, కుల బంధువులు తదితరులు సంఖ్యలో పాల్గొన్నారు.

# భట్రాజు కులస్తులకు అండగా ఉంటానన్న ఎంపీ ఈటెల రాజేందర్



కుత్బుల్లాపూర్ నవంబర్ 11 ( ప్రజా గొంతుక )భట్రాజు కులస్తులు చట్టసభలలో ప్రాతినిధ్యం వహించాలని ఆ దిశగా సంఘటిత మవ్వాలని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు.ఆదివారం గాజులరామారం డివిజన్ పరిధి నల్లగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం ప్రాంగణంలో భట్రాజు సంఘం మేడ్చల్ జిల్లా శాఖ కుత్బుల్లాపూర్ శాఖల ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజనం మహోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.భట్టు దీవెన బ్రహ్మ దీవెన అని పండిత విద్వాంసులుగా ఎంతో ప్రాచుర్యం గల కులమన్నారు.కులస్తులందరూ సంఘటితంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు.చట్టసభల్లో ప్రతినిధ్యం వహించి ఆ దిశగా ఐక్యం కావాలని సూచించారు.భట్రాజు సంఘ భవన నిర్మాణం కోసం తన వంతు సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు.వనభోజన వేడుకలు ఐక్యతకు నిదర్శమన్నారు.మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కూరపాటి కరుణాకర్ రాజు,లోలబట్టు కృష్ణంరాజు లు మాట్లాడుతూ కులస్తులందరినీ ఒక తాటిపైకి తీసుకురావాలనే సంకల్పంతో ఇటువంటి వనభోజన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అనంతరం కీర్తి శేషులు వూడిమూడి విజయలక్ష్మి నారాయణరాజు శారద దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు ఊడిమూడి రాఘవరాజు తోపాటు కృషి హైస్కూల్ అధినేత పోరంకి శ్యామ్ ప్రసాద్ రాజు వారి అమ్మ వనజ కుమారి జ్ఞాపకార్థం ఇంటర్,డిగ్రీ బీ.టెక్ లలో ఉత్తమ ఫలితాలు సాధించిన భట్రాజు కుల విద్యార్థులకు "మెరిట్ విద్య స్కాలర్షిప్" లను గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి,బిజెపి కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ జెకె.శేఖర్ యాదవ్,మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి,సంఘ సభ్యులతో కలిసి ఎంపీ.చేతుల మీదుగా అందజేశారు.అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు వి.వి.ఎల్.నరసింహారాజు,చక్రాల రేవతి నంద్ భట్,జిల్లా కోశాధికారి ఏనుగుదాటి శివాజీ రాజు,సంఘ సభ్యులు సరికొండ శ్రీనివాసరాజు,వీణ వీరంరాజు,వెంగల్ రాజు శ్రీనివాసరాజు,వి.వి.రాఘవ రాజు,మోగసాటి సుధీర్ కుమార్ రాజు,వేమరాజు శేషంరాజు,బాహటం కృష్ణార్జున రాజు,దురేందర్ రాజు,కూరపాటి శ్రీ రామరాజు,సరస్వతి నరేందర్ రాజు,సరస్వతి అశోక్ రాజు,కుత్బుల్లాపూర్ శాఖ అధ్యక్ష కార్యదర్శులు,తంగేళ్ల రాధాకృష్ణ భట్,సరికొండ పాపరాజు,మహిళ ప్రతినిధులు ఏనుగుదాటి పరమేశ్వరి,తంగేళ్ల సుజాత,ఊడిమూడి సత్యవాణి సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు.



# విద్యార్థుల సబ్జెక్ట్ నాలెడ్జ్ పెంపుకు ప్రత్యేక కార్యాచరణలుకలెక్టర్ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ప్రతి విద్యార్థి సబ్జెక్ట్ నాలెడ్జ్ పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణలు అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా అమలు పై కేజీబీవీ, ఆదర్శ పాఠశాలలు, టి.ఆర్.ఐ.ఈ.ఎస్ హెడ్ మాస్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, కేజీబీవీ, ఆదర్శ పాఠశాలలలో విద్యార్థుల హాజరును ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా నమోదు చేయాలని, ఉపాధ్యాయుల సెలవు వివరాలు ఆన్‌లైన్‌లో ఉంచాలని సూచించారు. 6వ తరగతి నుండి ఇంటర్ వరకు ఖాన్ అకాడమీ కోర్సులు, 9వ తరగతి నుండి ఇంటర్ వరకు జేఈఈ, నీట్ పరీక్షలకు ఫిజిక్స్ వాలా యాప్ ద్వారా శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థి కోర్సులు పూర్తి చేసేలా ఉపాధ్యాయులు పర్యవేక్షణ చేయాలని, వారానికి ఒకసారి టైమ్‌టేబుల్ సిద్ధం చేయాలని ఆదేశించారు. విద్యార్థులు రెగ్యులర్‌గా లాగిన్ అవుతూ అభ్యసించేలా ఫాలోఅప్ చేయాలని, అవసరమైన మేర నెట్ కనెక్షన్ కల్పించాలని సూచించారు. సమావేశంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# టీజేఏ ప్రెస్ క్లబ్ లో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 137 వ జయంతి

**కవిగా పాత్రికేయునిగా స్వాతంత్ర సమరయోధుడిగా,కేంద్ర విద్యా మంత్రిగా ఆయన చేసిన సేవలను కొనియాడిన అధ్యక్షుడు షేక్ సైదా**ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ హుజూర్ నగర్ పట్టణంలోని సూర్యాపేట జిల్లా టీజేఏ ప్రెస్ క్లబ్ నందు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 137 వ జయంతి వేడుకలను టీజేఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు షేక్ సైదా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ అసలు పేరు "మొహియుద్దీన్ అహ్మద్" ఆయన అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పెర్షియన్, బెంగాలీ మొదలగు అనేక భాషలలో ప్రావిణ్యుడు.'అబుల్ కలాం' అనేది బిరుదు,'ఆజాద్' కలంపేరు. మక్కానగరంలో 1888 నవంబరు 11 న జన్మించాడు. అతని వంశస్థులు బాబర్ రోజుల్లో హేరాత్ (ఆఫ్ఘనిస్తాన్లో ఒక నగరం) కు చెందిన వారు.ఆజాద్ ముస్లిం పండితులు, లేదా మౌలానాల వంశం నుండి వచ్చాడు. అతని తల్లి ఒక అరబ్, షేక్ మహ్మద్ జహీర్ వత్రి, అతని తండ్రి మౌలానా ఖైరుద్దీన్ ఆఫ్ఘన్ మూలాల ఉన్న ఒక బెంగాలీ ముస్లిం. ఖైరుద్దీన్ సిపాయి తిరుగుబాటు సమయంలో భారతదేశం నుండి మక్కా వెళ్లి అక్కడే స్థిరపడ్డారు.సాంప్రదాయ ఇస్లామిక్ విద్య అభ్యసించాడు.ఆయన విద్య ఇంట్లోనే సాగింది.మొదట తండ్రి, పిదప ఉపాధ్యాయులు ఇంట్లోనే బోధించారు.ఆజాద్ మొదట అరబిక్, పెర్షియన్ నేర్చుకున్నాడు. తరువాత తత్వశాస్త్రం, రేఖాగణితం, గణితం, బీజగణితం అభ్యసించాడు. స్వీయ అధ్యయనం ద్వారా ఇంగ్లీష్, ప్రపంచ చరిత్ర, రాజకీయాలు నేర్చుకున్నాడు. ఆజాద్ మౌలానా అగుటకు కావలసిన మత శిక్షణ పొందాడు.అతను దివ్య ఖురాన్ పై భాష్యం వ్రాసాడు.16 సంవత్సరాల వయసులో లిసానస్ సిదిక్ (సత్యవాణి) అనే పత్రికను స్థాపించి శాంతి మరియు మత సామరస్యం గురించి సందేశాలను ప్రచారం చేయడం కోసం పత్రిక ద్వారా ఆయన తన భావాలను, ఆలోచనలను ప్రజల్లోకి తీసుకువెళ్లారు. 1912 లో ఉర్దూలో 'అల్ హిలాల్' అనే వార పత్రిక ముస్లింల మధ్య విప్లవాత్మక భావాలను పెంచడానికి ప్రారంభించారు. అల్ హిలాల్ మోర్లే-మింటో సంస్కరణల ఫలితంగా రెండు వర్గాల మధ్య చెలరేగిన సంఘర్షణల తర్వాత హిందూ మతం-ముస్లిం వర్గాల మధ్య ఐక్యత కుదుర్చటంలో ఒక ముఖ్యమైన పాత్ర పోషించింది. 'అల్ హిలాల్' అతివాద భావనల ఒక విప్లవాత్మక ధ్వనిగా మారింది. ప్రభుత్వం వేర్పాటువాద భావనల ప్రచారకునిగా "అల్- హిలాల్"ను భావిస్తింది. ప్రభుత్వం దానిని 1914 లో నిషేధించింది.హిందూ -ముస్లిం ఐక్యత ఆధారంగా విప్లవాత్మక ఆలోచనలతో మరో పత్రికను "అల్ బలఘ్" ప్రారంభించారు.1916 లో ప్రభుత్వం ఈ పత్రికను కూడా నిషేధించారు.గాంధీజీ ప్రారంభించిన "సహాయ నిరాకరణ" ఉద్యమం ను సమర్ధించి 1920 లో భారత జాతీయ కాంగ్రెస్ లో చేరాడు.ఇతడు ఢిల్లీ కాంగ్రెస్ ప్రత్యేక సెషన్ అధ్యక్షుడు గా (1923) ఎన్నికయ్యాడు.గాంధీజీ ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని 1930లో అరెస్టు అయ్యాడు. ఒక సంవత్సరంన్నర పాటు మీరట్ జైల్లో ఉంచారు. ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణోద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని 10 సంవత్సరాలపాటు జైలుశిక్ష అనుభవించాడు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ 1940 (రాంగడ్) లో కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికయ్యాడు.1942 నుండి 1946 మధ్యకాలంలో, బ్రిటిష్ ప్రభుత్వం చేత మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ కోటలో ఖైదులో ఉన్నప్పుడు "గుబార్-ఎ-ఖాతిర్" పుస్తకం అత్యంత ముఖ్యమైన రచనలలో ఒకటిఇది ఉర్దూ సాహిత్యంలో ఒక విలువైన రచన అని చెప్పవచ్చు.భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన వ్యక్తిగత అనుభవాలు.భారతదేశ విభజన వెనుక ఉన్న రాజకీయ కారణాలను మతపరమైన కారణాల కంటే ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ ఆజాద్ దృక్కోణం నుండి స్వాతంత్ర్యం మరియు స్వేచ్ఛపై ఆయన ఆలోచనలతో ఆత్మకథాత్మక పుస్తకం "ఇండియా విన్స్ ఫ్రీడమ్" ఈ పుస్తకం భారత స్వాతంత్ర్య ఉద్యమం, ముఖ్యంగా విభజన సమయంలో జరిగిన సంఘటనల గురించి వివరిస్తుంది. ఇది మౌలానా ఆజాద్ వ్యక్తిగత అనుభవాలు మరియు స్వాతంత్ర్యం, రాజకీయాలపై ఆయన అభిప్రాయాలను తెలియజేస్తుంది.1947 ఆగష్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి మొట్టమొదటి కేంద్ర విద్యా శాఖ మంత్రి గా బాధ్యతలు చేపట్టి 1958 జనవరి 22 వరకు కొనసాగారు. ఫిబ్రవరి 22న 69 సంవత్సరాల వయసులో ఆయన మరణించడం జరిగింది.ఆయన మరణానంతరం,1992లో భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న లభించింది.కవిగా పాత్రికేయునిగా స్వాతంత్ర సమరయోధుడిగా,కేంద్ర విద్యా మంత్రిగా ఆయన చేసిన సేవలకు పురస్కరించు కొని జయంతిని ప్రతి సంవత్సరం నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవం జరుపుకుంటామన్నారు. అబ్దుల్ కలాం ఆజాద్ చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో టీజేఏ కమిటీ సభ్యులు కొత్తపల్లి మధుసూదన్, కొల్లోజు నాగేంద్ర చారి, భయ్యారపు రవీంద్ర, భీమపంగు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు






RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 12 నవంబర్ 2025

# శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కార్తీక వనభోజనాలు



కుత్బుల్లాపూర్ నవంబర్ 11 ( ప్రజా గొంతుక )మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 డివిజన్ సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీలోని ప్రశాంత వనము ఫారెస్ట్ బ్లాక్ పార్క్ నందు శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జీడిమెట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్, సూరారం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధీర్ కృష్ణలు మాట్లాడుతూ సమాజంలో బ్రాహ్మణుల పాత్ర ఎంతో ప్రముఖమైనదని, కానీ వారి పరిస్థితి నేడు దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టపరమైన సహాయ సహకార విషయాలలో తాము బ్రాహ్మణులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ సమాజంలో బ్రాహ్మణుల ఐకమత్యం చాలా కీలకమని అన్నారు. బ్రాహ్మణులు సంఘటితం కోసం కార్తీక వనభోజనాల లాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఇలాంటి కార్యక్రమాలలో బ్రాహ్మణ కుటుంబాల సంఖ్య మరింత పెరగాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా చిన్నారులు దిత్య శృతి పాటిల్, మహతి, వరలక్ష్మి సాయి పుష్కల, ప్రొద్భల, అక్షల సాంప్రదాయ నృత్యాలు పేరి కావ్య, పేరి కామేశ్వరి ల గీతాలతో ఆత్మీయ సమ్మేళనం ఆనందంగా గడిచిందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.అనంతరం అతిధులను, దాతలు సౌరభ్ టాగూర్, హనుమంతరాయ శర్మ, రాంభాటి, మోచర్ల రవిశంకర్, సీనియర్ జర్నలిస్ట్ సుధీర్ మంకాల, జగదీష్, జియ్యర్ కిరణ్ కుమారాచార్యులు దంపతులను సంఘం ఘనంగా సత్కరించింది.ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం సలహాదారులు సీనియర్ జర్నలిస్ట్ సర్వేపల్లి రమేష్ కుమార్, ఉపాధ్యక్షులు గడ్డం రాంబాబు చక్రధారి శ్రీరామ శర్మ, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్య స్వామి, సంఘం సభ్యులు శ్రీధరాచార్యులు, హరి రాఘవేంద్ర, , శివభాస్కర్, సంజీవరావు, అచ్యుతుని ఫణీంద్ర, సాయి, మహిళా సభ్యులు రేఖాజ్యోతి, లక్ష్మీ కుమారి, హైమ, గీత, శ్రావణి, రుచిత, సుందరి, సునీత, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# చివరి గింజ వరకు కొనుగోలు రైతులకు న్యాయం చేస్తాం: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం జిల్లాలో నాణ్యమైన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2025 సంబంధించి జిల్లాలో 333 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని చెప్పారు. నవంబర్ 11 నాటికి 1140 మంది రైతుల నుంచి 18 కోట్ల 85 లక్షల రూపాయల విలువ గల 7890 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, అందులో 7461 మెట్రిక్ టన్నులు రైస్ మిల్లులకు తరలించామని, 470 మంది రైతులకు 3073 మెట్రిక్ టన్నుల ధాన్యానికి ?7.34 కోట్లు చెల్లించామని వివరించారు.భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు పాటించే రైతుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేస్తున్నామని, నాణ్యత పరీక్షల అనంతరం ధాన్యం సేకరణ జరుగుతోందని తెలిపారు.కొనుగోలు కేంద్రాలకు 14.76 లక్షల గని బ్యాగులు పంపిణీ చేసి, గోదాముల్లో మరిన్ని 22.53 లక్షల బ్యాగులు అందుబాటులో ఉన్నాయని, ఎటువంటి కొరత లేదని పేర్కొన్నారు.ధాన్యం కొనుగోలు పట్ల రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం ప్రతి రైతు వద్ద నుంచి చివరి గింజ వరకు ధాన్యం సేకరించి మద్దతు ధర చెల్లిస్తుందని కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.

# మహా కవి అందెశ్రీ ఆశయసాధనకు కృషి



ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ ప్రజా గొంతుక న్యూస్,(నవంబర్ 11)సూర్యాపేట:పీడిత ప్రజల విముక్తి కోసం, మానవీయ విలువల సమాజ నిర్మాణం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం రచించి పాడిన మహా కవి ఆశయ సాధనకు కృషి చేయాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు. వివిధ ప్రజా సంఘాల ఆద్వర్యంలో హనుమకొండ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్ లో మంగళవారం జరిగిన ప్రజా కవి అందెశ్రీ నివాళి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పసితనంలోనే పశు వుల కాపరిగా ఎన్నో కష్టాలు పడిన అందెశ్రీ తన కష్టాలతో పాటు, సమాజ కష్టాలపై నిరంతరం ఆలోచించిన అందెశ్రీ సహజ కవిగా, ప్రజా కవిగా ఎన్నో గీతాలను వ్రాసి పాడి ప్రజలను చైతన్యం చేసిన ఘనత వారికి దక్కింది. ప్రాంతీయ రాజకీయ దోపిడీలో ఆగమవుతున్న తెలంగాణ విముక్తి కోసం మలిదశ తెలంగాణ ఉద్యమంలో తను వ్రాసి పాడిన జయ జయహే తెలంగాణ పాట ద్వారా యావత్ తెలంగాణ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తి నింపినారని అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తన పాటల ద్వారా కీలకపాత్ర పోషించిన పాఠశాలకు వెళ్లని అందెశ్రీకి కాకతీయ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ఇచ్చి గౌరవించిందని అలాంటి మహా కవి అందెశ్రీ బాటలో అందరూ పయనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, బి.సి మహాసేన రాష్ట్ర కన్వీనర్ తాడిశెట్టి క్రాంతికుమార్, టిజెఎస్ జిల్లా అధ్యక్షులు న్యాయవాది చిల్ల రాజేంద్రప్రసాద్, రాజ్ మహ్మద్, కొంగ వీరాస్వామి లు మాట్లాడుతూ వలసాంధ్ర దోపిడీ పాలనను అంతమొందించేందుకు ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన అందెశ్రీ కెసిఆర్ దుష్ట పాలన అంతం కోసం కూడా అంతే పోరాటం చేశాడని, ప్రజల పక్షాన నికార్సుగా నిలబడి కలబడిన ధిక్కార స్వరం నేటితరం యువతకు, ఉద్యమకారులకు ఆదర్శం కావాలని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం అందెశ్రీ లాంటి కవులను, కళాకారులను, ఉద్యమకారులను నిర్లక్ష్యం చేసినప్పటికీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సముచిత స్థానం ఇచ్చి గౌరవించిందని అన్నారు. అకాల మరణం చెందిన అందెశ్రీ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు సాయిని నరేందర్, తాడిశెట్టి క్రాంతికుమార్, చిల్ల రాజేంద్రప్రసాద్, కొంగ వీరాస్వామి, రాజ్ మహ్మద్, నేదునూరి రాజమౌళి, చుంచు రాజేందర్, సంఘాని మల్లేశ్వర్, నలిగింటి చంద్రమౌళి, చాపర్తి కుమార్ గాడ్గే, మంద వీరస్వామి, సూరం నిరంజన్ పటేల్, కత్తెరపల్లి దామోదర్, జల్లెల కృష్ణమూర్తి యాదవ్, డేవిడ్, బక్కి యాదగిరి, అనిశెట్టి సాయితేజ, పి వి చారి, ఎం రఘువీర్, నలబోల అమరేందర్, కొండి కృష్ణ గౌడ్, మామిడి రాఖీ, జె రవీందర్, బి పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుపుకున్న గ్రీన్ బబుల్స్ యజమాని

ప్రజా గొంతుక న్యూస్: ప్రతినిధి: షేక్ షాకీర్: హాలియా :నవంబర్:11 నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ మిర్యాలగూడ రోడ్డు గ్రీన్ బబుల్స్ బ్యూటీ పార్లర్ యజమాని రాయంచు రామ్ చరణ్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా మిత్రుల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో కే వి పి ఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను మరియు ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ విద్యాదినోత్సవం



శేరిలింగంపల్లి ప్రతినిది, నవంబర్ 11 (ప్రజాగొంతుక) : జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని కొండాపూర్ డివిజన్ పరిధిలోగల గచ్చిబౌలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాదు కేంద్రీయ విశ్వ విద్యాలయం ఎడ్యుకేషన్ అండ్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ డిపార్టుమెంటుకు చెందిన ఆచార్య తాళ్ళ సుమాలిని హాజరై ప్రసంగించారు. " దేశంలో గుణాత్మక విద్యకు మార్గదర్శి మరియు విద్యాభివృద్ధికి బాటలు వేసిన తొలి బాటసారి అబుల్ కలాం ఆజాద్ " అని కొనియాడారు. " ఆజాద్ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు. స్వాతంత్రోద్యమంలో పది సంవత్సరముల కారాగార శిక్షను అనుభవించిన స్వాతంత్ర్య సమరయోధుడు. ఆజాద్ గారు పండితుడు, కవి, సంపాదకుడు, గొప్ప రాజనీతిజ్ఞుడు " అని అన్నారు.నేటి విద్యార్థులే నేటి పౌరులు. నేటి విద్యార్థులు అంతర్జాలానికి ఆకర్షితులై వారి విలువైన సమయాన్ని వృధా చేసుకుంటున్నారు. అవసరమైనంత వరకే అంతర్జాలాన్ని ఉపయోగించుకోవాలి" అని కోరారు. " చెడు అలవాట్లకు (ధూమపానం, మద్యపానం, మాదకద్రవ్యాల వినియోగం) దూరంగా ఉండాలి. పౌష్టికాహారం తీసుకుంటూ నిత్య వ్యాయామం, ధ్యానం ఆచరించి ఆరోగ్యాన్ని కాపాడుకొని అంతర్జాతీయ స్థాయిలో వస్తున్న అవకాశాలను అంది పుచ్చుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకొని దేశాభివృద్ధికి పాటు పడటంతో పాటు సంపూర్ణ అక్షరాస్యతకు కృషి చేయడమే మనము ఆయనకు అర్పించే నిజమైన నివాళి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి రిటైర్డ్ %×=ా% ఆఫీసర్, అధ్యాపకులు జి.రాములు, జి. హన్మంతు, కె.మోహన్, మహేష్ గౌడ్, జగదీష్, విద్యార్థినీ, విద్యార్థులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వ్యభిచార గృహంపై దాడులు



శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 11 (ప్రజాగొంతుక) : మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుట్టుచప్పుడు కాకుండా ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్న 5 గురు విదేశీయులను అరెస్ట్ చేసిన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం. మియాపూర్ పోలీస్ స్టేషన్ పరి ధిలోని న్యూ హాఫీస్ పెట్ సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీలో ఓ ఇంట్లో గుర్తు చప్పుడు కాకుండా వ్యభిచారం నిర్వహిస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఓటి, మియాపూర్ పోలీసులు సంయుక్తంగా సోమవారం రాత్రి దాడులు నిర్వహించారు. అక్కడ తనిఖీ చేయ గా విదేశీయులతో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. లైబేరియా దేశం లోని మొన్రోవియా సిటీ కి చెందిన డేరియస్ (28) 2021 సంవత్సరంలో విద్యాభ్యాసం నిమిత్తం భారతదేశానికి వచ్చి సుభాష్ చంద్రబోస్ నగర్ లో ఉంటూ ఓ కళాశాలలో చదువుకుంటున్నాడు. ప్రస్తుతం ఆన్లైన్లో విద్యను అభ్యసిస్తున్నాడు. ఇతనితోపాటు కెన్య దేశానికి చెందిన 2 మహిళలు ఉగాండా దేశానికి చెందిన 2 మహిళలతో కలిసి వ్యభిచారం చేయిస్తున్నట్లు గుర్తించారు. డేరియస్ తో పాటు నలుగురు విదేశీ మహిళలను అరెస్టు చేసి మియాపూర్ పోలీస్ స్టేషన్కు తరలించారు. వారి వద్ద నుండి 4 వేల రూపాయల నగదు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. నలుగురు మహిళలను రెస్క్యూ హోం కు తరలించగా డేరియస్ ను రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. వీరి వెంట ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.